




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 - పేజీలు 8


# స్వయం ప్రతిపత్తి, స్వావలంభనతో పంచాయితీలు సాగాలి



- రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నేరుగా నిధులు
- పంచాయతీల స్థలాలు, ఆస్తులు, భవనాలకు ఆడిట్ జరగాలి
- మంగళగిరిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొని, దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పని చేయాలి. అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలి. అభివృద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలి' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీ, సైన్స్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గురువారం మంగళగిరిలోని సీకే కన్వేషన్ హాలులో జరిగిన జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం 2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం రాష్ట్ర స్వచ్ఛంద్రా కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబి రామ్, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాబివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శశిబూషణ్, రాష్ట్ర ఇనిస్టిట్యూటన్ ఆఫ్ రూరల్ డెవల్మేంట్, పంచాయితీ రాజ్ కమిషనర్ ఆర్ ముత్యాలరాజు, పంచాయితీరాజ్ , గ్రామీణాభివృద్ధి కమిషనర్ వీఆర్ కృష్ణతేజ మైలవరపు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఏపీ స్వచ్ఛ ఆంధ్రా కార్పరేషన్ మేనేజింగ్ డైరక్టర్ బి అనిల్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ , శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎంజీఎన్ఆర్జీఎస్ డైరక్టర్ వైవీకే షణ్ముఖ కుమార్ తో కలసి పాల్గొన్నారు. కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడి అమరులైన వారి ఆత్మశాంతకి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి .. కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు

మిగతా 3 లో...




## ఏఎస్ఐ కుటుంబానికి రూ. కోటి చెక్కు అందజేసిన డీజీపీ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డి. కొండయ్య కుటుంబానికి కోటి రూపాయల చెక్కును గురువారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.. గురువారం తన కార్యాలయంలో అందజేశారు. విధుల్లో ఉండగా మరణించిన పోలీసు సిబ్బందికి ఎస్బిఐ పోలీస్ శాలరీ ప్యాకేజ్ లో భాగంగా కోటి రూపాయల చెక్కు అందించినట్లు చెప్పారు. బాపట్లలో ఏఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ 2024 డిసెంబర్ లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో కొండయ్య మరణించారు. కొండయ్య భార్య పి. పాపారాణికి డీజీపీ ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి. ఎం. రవిప్రకాశ్. స్టేట్ బ్యాంక్ కు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

### మృతుల కుటుంబాలను ఆదుకుంటాం : గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలం కొత్తపాలెంలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. ఏఎస్ఐ విజయ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపాలెం ఎస్సీ కాలనీకి చెందిన యేసు రాజు(16), జస్వంత్ (9) మరణించారు. పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో ఈత కొట్టేందుకు బావిలోకి దిగారు. సరిగ్గా ఈత రాకపోవడంతో ఆ ఇద్దరు చనిపోయారు. వీరి మృతితో కొత్తపాలెంలో విషాదఛాయలు అలముకున్నాయి.

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని సంతాపం**

మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో గురువారం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో మునిగి చనిపోయిన పిల్లల కుటుంబాలకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పిల్లలు ఈతకు వెళ్లి చనిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎమ్మార్వోని అక్కడికి పంపించి ప్రభుత్వానికి రిపోర్ట్ పంపాలని ఆదేశించారు ఆ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా తప్పకుండా ఆదుకుంటాం. అని యరపతినేని హామీ ఇచ్చారు.

# హాస్పిటల్స్‌కు ఫైర్ నిబంధనలను సవరించండి

## - ఫైర్ డిజికి ఐఎంఏ విజ్ఞప్తి



**గుంటూరు మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్లినిక్స్, చిన్న, మధ్య తరహా ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ విషయంలో ఫైర్ ఎన్ఓసీ చాలా సమస్యగా ఉందని, ఫైర్ నిబంధనలను కొన్ని సవరించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ను కోరింది. విజయవాడలోని ఫైర్ సర్వీసెస్ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ జి నందకిషోర్ సారథ్యంలో మాదిరెడ్డి ప్రతాప్ కు వినతి పత్రం అందజేసింది. అంతేకాక "నేషనల్ ఫైర్ సేఫ్టీ వీక్ "సందర్భంగా ఐఎంఏ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు జూమ్ మీటింగ్ కూడా నిర్వహించింది .ఈ మీటింగ్ లో వైద్యులు ఎన్ఓసీ విషయంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాదిరెడ్డి ప్రతాప్ దృష్టికి తీసుకువచ్చారు . వైద్యులు చెప్పిన అనేక సమస్యల కు, సందేహాలకు, అనుమానాలను మాదిరెడ్డి ప్రతాప్ నివృత్తి చేశారు .ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. నందకిషోర్ ,ఐఎంఏ ఫైర్ సేఫ్టీ కమిటీ చైర్మన్ డాక్టర్ సి శ్రీనివాస రాజు, ఫైర్ ఎన్ఓసి విషయంలో ఎదురవుతున్న సమస్యలను డీజి దృష్టికి తీసుకువెళ్లారు. క్లినిక్స్,చిన్న ,మధ్య తరహా ఆసుపత్రిలో కూడా భారీ అగ్నిమాపక పరికరాలు అమర్చుకోవాలనడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. వీటివల్ల ఆర్థిక భారం తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. డీజి ఫైర్ సర్వీసెస్ , మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ తాను కూడా చాలా విషయాలలో మీతో ఏకీభవిస్తున్నా న్నారు. అయితే నేడు అగ్ని ప్రమాదాలు ఎక్కువగా ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వల్లనే జరుగుతున్నా యని ,అందువల్ల విద్యుత్తు లోడ్ ,వాడే వైర్ల విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే అన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లోపలి పొగ బయటకు పోయే ఏర్పాట్లు కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు .బిల్డింగులకు స్టెయిర్ కేసులు ఉంటే లోపల వారు బయటకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వైద్యులు ఫైర్ ఎన్ ఓ సి విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానన్నారు . అనంతరం వైద్యులు తగిన జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను పూర్తిగా నిరోధిస్తామని ఆయన సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు.డి జి ని కలిసిన వారిలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మోటూరు సుభాష్ చంద్రబోస్ , ఐఎంఏజాతీయ యాక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ పి. ఫణి ధర్, కోశాధికారి డాక్టర్ టి. కార్తీక్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. సేవకుమార్, డాక్టర్ డి .అమరలింగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# సెప్టిక్ ట్యాంకర్ల యజమానులతో సెప్టిక్ వ్యర్థాల తరలింపుపై అవగాహన



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ క్లీన్ ఆపరేటర్లు, యజమానులతో ఈ నెల 26 (శనివారం)న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగే ప్రత్యేక సమావేశంకు హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ర యజమానులు, ఆపరేటర్లతో సెప్టిక్ వ్యర్థాల తరలింపు, నిర్వహణ అంశాలపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని ప్రతి సెప్టిక్ ట్యాంకర్ యజమాని తప్పనిసరిగా సమావేశంకు హాజరై, వ్యర్థాల నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను తెలుసుకోవాలని కోరారు.

# 10వ తరగతి ఫలితాలలో సిమ్స్ మై స్కూలు ప్రభంజనం



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**
2024-2025 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో విజయ భేరి మోగించి గుంటూరు నగరంలో మరోసారి సత్తా చాటారని సిమ్స్ గ్రూప్ ఇన్స్టిట్యూషన్స్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బి.శివ శిరీష మరియు డైరెక్టర్ భీమనాధం భరత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన సందర్భంగా స్కూల్ ఆవరణలో విద్యార్థులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ తమ స్కూలులో 550 పైగా మార్కులు 46 మంది విద్యార్థులు, 500 పైగా మార్కులు 80 మంది విద్యార్థులు సాధించారు. వారిలో సిహెచ్ . జస్మిత 591/600, పి. తన్విక బ్లెస్సీ, వి. స్నేహ శ్రీ రెడ్డి లు 590/600, ఆర్. శ్రీకార్తిక, వై. లలిత రెడ్డి లు 588/600 మార్కులు సాధించిన వారిని అభినందించారు. సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ Dr. బి శివ శిరీష మాట్లాడుతూ సిమ్స్ మై స్కూలు యాజమాన్యంపై తల్లిదండ్రులు పెట్టుకొన్న ఆశలను వారి పిల్లలకు ఉత్తమ క్రమశిక్షణ కలిగిన విద్యను అందిస్తూ నిజం చేస్తుందని పేర్కొన్నారు.

# రోటరీ క్లబ్ పనితీరు ప్రశంసనీయం : శరత్ చౌదరి



నరసరావుపేట మేజర్ న్యూస్: రోటరీ డిస్ట్రిక్ శ్రీ వన్ ఫైవ్ జీరో గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి గురువారం పల్నాడు జిల్లా నరస రావుపేట రోటరీ క్లబ్ అఫీషియల్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లా, హైదరాబాదు, తెలంగాణాలో ఉన్న అన్ని రోటరీ క్లబ్ లు కలిపి 108 క్లబ్ లు ఉన్నాయని, వాటిలో నరసరావుపేట రోటరీ క్లబ్ కూడా ఒక భాగమేనని పేర్కొన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ లు రాజకీయాలకు, కులమ తాలకు, ప్రాంతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తు న్నాయని, భారతదేశంతో పాటు ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రజల ందరికీ ఆయా ప్రభుత్వాలతో సంప్రదించి, పల్స్ పోలియో కేంద్రాలు, అనేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగు తుందని,మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తుందని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని, ముఖ్యంగా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోబ్లడ్ డొనేషన్ క్యాంప్ లు, ఐ క్యాంప్ లు, ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిల్స్ పంపిణీ, పేద మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయటం జరిగిందని, నరస రావుపేట రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. అలాగే రొంపిచర్ల పి హెచ్ సెంటర్ కు ఆరు బెడ్స్, 12 చైర్స్ ఇవ్వటం జరిగింది, సివిల్స్ టాపర్ వచ్చిన విద్యార్థిని యామినికు దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా నరసరావుపేటలోపదో తరగతిలో టాపర్స్‌గా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు కూడా అభినంది చారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ శ్రీ వన్ ఫైవ్ జీరో గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి, డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, అసిస్టెంట్ గవర్నర్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్, ఫాస్ట్ గవర్నర్స్ కేపీ రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె. జిలాని మాలిక్, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ పాశం కృష్ణారావు, రాయల శ్రీనివాసరావు, మామిడి సుబ్బారావు, మురారిశెట్టి వెంకటేశ్వరరావు, చేకూరి సాంబశివరావు, కాకుమాను రాఘవరావు, కాకుమాను శ్రీనివాసరావు, షేక్ కరీం మొహిద్దీన్, మునీందర్ రెడ్డి, తారాచంద్, పోటు అచ్యుత్, మెళ్ళచెరువు ఆంజనేయులు, కొత్తూరీ శ్రీనివాసరావు, ఓగురు సైదయ్య, లింగ ఆంజనేయులు, డివిఎస్ఎన్ పున్నారావు, పులిపాటి రమేష్, రోటరీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన :యాగంటి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి మహోత్సవాలో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ రోజు పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నో యేళ్ల నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగానే స్వామివారికి కళ్యాణం జరిగిన 16వ రోజు పండుగకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పల్నాడు ప్రాంతంలోని మాచర్లలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా కన్నుల పండువగా నిర్వహించే కళ్యాణం, రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి వెంకట గాంధీ సహకరించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి చంటి, గాజుల వెంకట అనంత గణేష్, కొమెర అనంత రాములు, బాబి, సూరే యలమంద, వజ్రం నాయక్, మున్నా రాంబాబు, లక్ష్మణ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ఎ ఐ టి యుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**




**నరసరావుపేట మేజర్ న్యూస్:**
రేపు ఉదయం 10 గంటలకి ఎంబి భవనంలోజరిగే కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కాసా రాంబాబు పిలుపునిచ్చారు లేబర్ కోడులను రద్దు చేయాలని దేశ సంపదను కాపాడాలని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకోవడం కోసం మే 20న. జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సర్వం సిద్ధం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని కనీస వేతనం 35000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే సదస్సును జయప్రదం కోరుతూ పల్నాడు జిల్లా నుండి ఎక్కువ మంది కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గురుబ్రహ్మం ఏ ఐ టి యు సి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ నాయకులు ప్రసన్న కుమార్ బాబుల్ నాయక్ వెంకటేశ్వర్లు గిరి సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంప్రతిపత్తి, స్వావలంబనతో పంచాయితీ ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్న మహాత్ముడి మాటకు అనుగుణంగా పల్లెలు జాతీయ సమగ్రతకు, సుస్థిరతకు కూడా మూల కేంద్రాలు కావాలి అన్నారు. స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. "నాకు పల్లెలు అంటే ప్రాణం. పల్లెల్లో బతకాలని బలంగా ఉండేది. కానీ సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను చేపట్టాను. శాఖలను తీసుకున్న తర్వాత 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఏ పనికి ఏ నిధుల కేటాయింపు జరిగిందో అది పక్కాగా దానికే ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలి అని చెప్పాను. ఎలాంటి మళ్లింపులు, వృధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలి అని చెప్పాను. దాని ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి.

### నిబంధనల మేరకు పారదర్శకంగా బదిలీలు

అలాగే పీఆర్, ఆర్.డి. శాఖల్లోని సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపాం. సిఫార్సులకు, అవినీతికి తావు లేకుండా బదిలీలను పక్కాగా జరిపాం. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు ఉన్నప్పటికీ నిబంధనలను అనుసరించి మాత్రమే బదిలీలు చేశాం. సమర్థత ఉన్నా నిర్లక్ష్యం కాబడిన ఉద్యోగులను, అధికారులకు తగిన సముచిత అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చాం. దీని ఫలితమే సమష్టి కృషితో పనులు పల్లెలలో వేగంగా జరుగుతున్నాయి. దీనిని ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం

గ్రామ పంచాయతీలు గతంలో కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతం అయ్యేవి. దీన్ని క్రమంగా అధిగమిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామ సర్పంచుల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగల నిధులను పెంచాం. 70 నుంచి 80 శాతం విపక్ష పార్టీల సర్పంచులు ఉన్నప్పటికీ రూ.100లు ఉన్న నిధుల్ని రూ.10 వేలు, రూ.250 లు ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు చేశాం. స్థానిక సంస్థల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. దాన్ని కొనసాగిస్తాం.

గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వ వచ్చిన వెంటనే ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, రావాల్సిన నిధులను డైరెక్టుగా పంచాయతీల కువిడుదల చేసినట్లు చెప్పారు. ఇక నుంచి ఉపాధి శ్రామికులు లేదా నేస్తాలుగా వారిని పిలుద్దాం. దీన్ని రాష్ట్రం లోని అధికారులకు తెలియజేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నాను. కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో రూ.10,669 కోట్ల పనులు జరిగాయి. 13,326 గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను చక్కగా అమలు చేశాం. 4 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 21,564 గోకులాలు, 12,950 నీటి తొట్టెలు, 20,286 ఫాం పాండ్స్‌ను అతి తక్కువ కాలంలో పూర్తి చేయడం మనందరి సమష్టి కృషికి నిదర్శనం. దీంతోపాటు పంచాయతీ రాజ్ వ్యవస్థను గిరిజన గ్రామాల్లోనూ విస్తరించడం ఓ గొప్ప ముందడుగు. అడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా రూ.1,005 కోట్లతో 1069 కిలోమీటర్ల మేర రోడ్లను వేసి, డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి ముందడుగు వేస్తున్నాం. గిరిజన గ్రామాల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తున్నాం. పంచాయతీల్లో విలువైన ఖాళీ స్థలాల్లో కలపను పెంచేందుకు ప్రోత్సహిస్తాం. దీనివల్ల పంచాయతీలకు పచ్చదనంతో పాటు ఆదాయం కూడా సమకూరుతుంది. పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లు పెరిగాయి. 9 నెలల్లో రూ.800 కోట్ల ఇంటి పన్నులు వసూలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి.

### పంచాయతీల స్థలాలకు ఆడిట్ జరగాలి

పంచాయతీలు స్వాతంత్రంగా, స్వయం ప్రతిపత్తి సాధించాలంటే భవిష్యత్తు అవసరాలకు భూమి అవసరం. నేను ఇటీవల రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారి పల్లెకు వెళ్లినపుడు ఆ గ్రామంలో క్రీడా



స్థలం ఏర్పాటు కోసం అసలు పంచాయతీ వద్ద భూమి లేదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి భూములపై సమగ్ర ఆడిట్ జరగాలి. ఆస్తులు, భవనాలు, అన్యాక్రాంతం అయిన భూములు, ఆస్తులు అన్నింటిపై సమగ్ర ఆడిట్ చేసేలా ఓ ప్రణాళిక రూపొందించండి.

### గ్రామాల్లో జాతీయ సమగ్రత ప్రాంగణాలు, స్థూపాలు

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలే కాదు.. జాతి సమగ్రతకు నిండు రూపాలు కావాలి. కాశ్మీర్ లో పేలిన తూటా దేశాన్ని కన్నీరు పెట్టేలా చేసింది. ప్రతి ఒక్కరూ ఆవేదన చెందారు. ప్రతి గ్రామంలోనూ ఎవరెవరివో విగ్రహాలు పెడుతున్నారు. అలా కాకుండా ప్రతి పంచాయతీలోనూ ఓ జాతీయ సమగ్రత ప్రాంగణం ఉండాలి. దానిలో జాతీయ సమగ్రత స్థూపం ఉండాలి. అది వేయి గజాల్లో పెడతారా..? రెండొందల గజాల్లో పెడతారా అనేది ఉన్నతాధికారులు ఆలోచించాలి. ఈ ప్రాంగణంలో దేశం కోసం, దేశ ఐక్యత కోసం పనిచేసి వారి ప్రతిరూపాలు ఉండాలి. అక్కడకు వస్తే దేశ భక్తి ఉప్పొంగేలా ప్రాంగణాలు పనిచేయాలి. దీనిపై సమగ్ర ప్రణాళికతో, శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. దేశం కోసం ఆలోచించే వ్యక్తులు, సమూహాలు చాలా అవసరం. వాటిని గ్రామాల నుంచే పెంపొందించే కార్యక్రమంగా దీన్ని చేపట్టాలి. దీనిపై ఉన్నతాధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తే, నేను కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా. అవసరం అయితే గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ తో చర్చిస్తాను. అలాగే సర్పంచులకు సంబంధించి గౌరవ వేతనాలు పెంచాలని కోరారు.

రాష్ట్ర స్వచ్ఛంద్రా కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛత లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా గౌరవ ప్రధాన మంత్రి 2014 లో ప్రారంభించిన స్వచ్ఛత కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వచ్ఛంద్ర- స్వర్ణాంధ్ర ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజా ఉద్యమం ముందుకు తీసుకువెళ్ళందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 5,606 గ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలు గా తీర్చిదిద్దటం జరిగిందని, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలో నూరు శాతం గ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ గా ప్రకటించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో 4,58,000 వ్యక్తిగత మురుగుదొడ్లు, 8,000 కమ్యూనిటీ శానిటరీ సముదాయాలను నిర్మించాలని, ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఎఫ్ ఎస్ టీ పీ లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పట్టణాల్లో పెరుకుపోయిన 80 లక్షల టన్నుల చెత్త కుప్పలను శుభ్రం చేసిన తరహాలోను గ్రామాల్లోను డ్రోన్ ద్వారా సర్వే చేసి పూర్తి స్థాయిలో చెత్త కుప్పలను శుభ్రం చేయనున్నామన్నారు. రానున్న సంవత్సర కాలంలో రూ.2,200 కోట్లు స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను రూపొందించటం జరిగిందని దీనిలో గ్రామాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మట్టి మనిషి అని, అటువంటి వ్యక్తి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా గా పనిచేయడం మన అదృష్టం అన్నారు. స్వచ్ఛతలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంల రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహించే మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ప్రధాన మంత్రి గ్రామీణా సడక్ యోజన సమ్మన్ , స్థానిక సంస్థల అధికారులు, ప్రజాప్రతినిధులకు సామార్థ్యాల పెంపుకు శిక్షణ తదితర కార్యక్రమాలను పారదర్శకంగా, అవినీతి రహితంగా అమలు చేయటం జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం కేంద్రం నుంచి వచ్చాయిని వీటిలో రూ.2000 కోట్లు 15వ ఆర్థిక సంఘ నిధులు ఉన్నాయన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా గత పంచాయితీలకు ఆలస్యం లేకుండా నేరుగా నిధులు అందించటం జరిగిందన్నారు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ను గాడిలో పెట్టి పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, గ్రామస్తుల జీవనోపాదుల మెరుగుదలకు మినీ గోకులాల నిర్మాణం చేపట్టడం జరిగిందని వీటిని నూరు శాతం పూర్తి చేశామన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి వలన ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనతో గ్రామీణ ప్రాంతాల్లోను, గిరిజన తండాలలోను రహదారులు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంతాలు డోలీ రహిత రవాణా గ్రామాలు తీర్చిదిద్దేందుకు ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన సన్మన్ నిధులు, ఉపాధి హామీ పథకం, రాష్ట్ర నిధులు రూ. 1000 కోట్లతో గిరిజన తండాల నుంచి గ్రామాలకు అనుసంధాన రోడ్లు నిర్మించటానికి ప్రణాళికలు రూపొందించటం జరుగుతుందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా నాణ్యమైన, సురక్షిత మంచినీరును గ్రామాల్లోని 94 లక్షల ఇళ్లకు ట్యాపుల ద్వారా రానున్న రెండు సంవత్సరాలలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నరు. గ్రామీణ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారుల సామార్థ్యల పెంపుకు నిరంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని గతంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం రెండవ స్థానానికి చేరుకుందన్నారు.

### కూటమి ప్రభుత్వ విజన్ ను ఆవిష్కరించిన స్టాల్స్

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రదర్శనను శ్రీ పవన్ కళ్యాణ్ గారు తిలకించారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ కూటమి ప్రభుత్వ విజన్ ని ఆవిష్కరించే విధంగా ఆకట్టుకున్నాయి. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రోడ్లు, గోశాలలు, నీటి తొట్టెలు, ఫాం పాండ్స్ తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల నమూనాలతో ఏర్పాటు చేసిన స్టాల్ ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుంటూరు నగర పాలన సంస్థ పరిధిలో జిందాల్ సంస్థ నిర్వహిస్తున్న చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే యూనిట్ నమూనా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆకట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని యూనిట్లు ఉన్నాయి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్వాతంత్ర్య దినోత్స వేడుకల నిర్వహణ ఖర్చులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ. 10 వేలు, రూ. 25 వేలకు పెంచిన తర్వాత పంచాయతీల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఫోటోలతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, చెత్త నుంచి సంపదసృష్టి కేంద్రాల వివరాలు, వాటి పనితీరులను ప్రదర్శించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నేతృత్వంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల వివరాలను ఆ విభాగం అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. వీటితో పాటు గ్రామీణ నీటి సరఫరా విభాగం, అడవితల్లి బాట, వాటర్ మేనేజ్ మెంట్ స్కీమ్ నమూనాలను అధికారులు ప్రదర్శించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీ, సైన్స్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వచ్ఛంద్రా గ్రామీణ్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన అనంతపురం జిల్లా కలెక్టర్ డా వి వినోద్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన సుమారు 15 విభాగాల్లో వివిధ స్థాయిల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 67 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సోసైటీ ఫర్ సోషల్ ఆడిట్, ఎక్కౌంట్ బులిటీ మరియు ట్రాన్స్ పెరన్సీ డైరెక్టర్ జి శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం సీఈ బాలు నాయక్, గ్రామీణ నీటిసరఫరా మరియు పారిశుధ్య విభాగం చీఫ్ ఇంజినీర్ గాయత్రిదేవి, సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో పారిశుద్ధ్య కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణంలో మన ఎమ్మెల్యే స్వయంగా 34 వ వార్డు లో బాపయ్య నగర్ లో, ఐ టి డి పి వారి సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా పూడిక తీయుట. చెత్త తొలగించుట. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎం ల్ ఏ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు.స్వచ్ఛ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మన ఎం ల్ ఏ స్వయంగా 34 వార్డ్ లో బాపయ్య నగర్ లో, ఐ టి డి పి వారి సహకారంతో పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ ఎం ల్ ఏ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది

## అర్బన్ హెల్త్ సెంటర్ కి గేటు ఏర్పాటుచేసిన - చంద్రశేఖర్



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా నరసరావుపేట 33 వార్డులోనీ గవర్నమెంటు అర్బన్ హెల్త్ సెంటర్లో ఉన్న మెయిన్ రహదారికి గతంలో రౌండ్ తిరిగే గేటు ఉండగా ఆ గేటు వల్ల బాలింతలు,గర్భవతులు, పెద్దవారు ఆ గేటు నుండి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడేవారనీ,దానిని మార్చమని గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి, అనేకసార్లు వైద్య సిబ్బంది, వైద్యులు తెలియజేసిన ఎవరు పట్టించుకోలేదనీ, ఈ విషయాన్ని 33 వ వార్డు మాజీ కౌన్సిలర్ కొలిపాక చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లాగా, వెంటనే సానుకూలంగా స్పందించి, గురువారం తన సొంత నిధులతో పదివేల రూపాయల ఖరీదు గల గేటును బిగించి ఆ ఇబ్బందిని లేకుండా చేసినందుకు వార్డు ప్రజలు, బాలింతలు,గర్భవతులు, ప్రభుత్వ ఏరియా వైద్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## వినుకొండ పట్టణ వైసీపీ కన్వీనర్‌గా కొత్తమాస శివ

-పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...శివ



వినుకొండ మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కొత్తగాఎన్నికైన వినుకొండ పట్టణ వైసీపీ కన్వీనర్ కొత్తమాసు శివ అన్నారు. వినుకొండ నియోజ కవర్గంలోని అన్ని మండలాలకు వైఎస్ఆర్ పార్టీ కొత్త కన్వీనర్లను ఎంపిక చేసింది. అందులో భాగంగా వినుకొండ పట్టణంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడ్డ నిబద్ధత కలిగిన కార్యకర్త, యువనాయకుడు,బొల్లా బ్రహ్మనాయుడుకు అత్యంత సన్నిహితుడు అయిన కొత్తమాసు శివ పేరును వినుకొండ పట్టణ వైసీపీ కన్వీనర్ గా ప్రకటించారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైసీపీ మండల కన్వీనర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తొలిసారిగా వినుకొండ పట్టణ వైసీపీ కన్వీనర్ పదవిని ఆర్య వైష్యులకు ఇచ్చిన ఘనత వైసీపీ పార్టీకే దక్కిందన్నారు.పట్టణంలో పార్టీని అభివృద్ధిపడంలో నడిపించడానికి తన శక్తివంచన లేకుండా కష్టపడతానని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేసి ప్రజల్లో విశ్వాసం పెంపొదిస్తామన్నారు.

# పంచాయతీ రాజ్ కున్న అధికారాలు చాలా గొప్పవి

## ఎకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ వెల్లడి




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

పంచాయతీరాజ్ వ్యవస్థకు ఉన్న అధికారాలు చాలా గొప్పవని వాటిని తీర్మానం చేశాక తొలగించే అధికారం ఎవరికి ఉండదని, జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా పరిషత్ ఉద్యోగిని తోట ఉషారాణి అధ్యక్షత వహించారు. పంచాయతీరాజ్ చట్టం స్వయం ప్రతిపత్తి కలిగి ఉందని ఆయన తెలిపారు. ఈ చట్ట ప్రకారం తీసుకున్న నిర్ణయాలకు తిరుగులేని అధికారాలు ఉంటాయన్నారు. ఓ ఎస్ డి శివన్నారాయణ, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు ,ఏవో రత్నబాబు లు మాట్లాడుతూ గ్రామ సభల్లో చేసిన తీర్మానాలను వ్యతిరేకించే అధికారం ఎవరికి ఉండదన్నారు.

బల్వంతరాయ్ సిఫారసుల మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థ మూడంచెలుగా ఏర్పడిందని ఇది 1993 నుండి అమల్లోకి వచ్చిందని చెప్పారు .గ్రామ సభలో చేసిన తీర్మానాలు చట్టం అవుతాయని చెప్పారు. ఏదైనా పరిశ్రమ స్థాపించాలన్న ఆయా పరిధిలోని గ్రామ సభలకు అధికారం ఉంటుందని వెల్లడించారు .ఈ సందర్భంగా బల్వంతరాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఉద్యోగుల నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతికత ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

## -ఎసిఐసి కెఎల్ స్టార్టప్స్ ఫౌండేషన్ సిఇఒ రామణ్ కాంత్ వల్లభనేని



**తాడేపల్లి, మేజర్ న్యూస్:** సాంకేతికత ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎసిఐసి కెఎల్ స్టార్టప్స్ ఫౌండేషన్ సిఇఒ రామణ్ కాంత్ వల్లభనేని అన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి వడ్డేశ్వరం కెల్ యూ లో గురువారం కెఎల్ స్టార్టప్స్ ఫౌండేషన్, డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సహకారంతో ది యంగ్ టెక్ ఎంట్రప్రెన్యూర్ ఒక రోజు కార్యశాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎసిఐసి కెఎల్ స్టార్టప్స్ ఫౌండేషన్ సిఇఒ రామణ్ కాంత్ వల్లభనేని ప్రారంభించి మాట్లాడుతూ రాబోయే తరంలో సాంకేతికతతో నడిచే ఆవిష్కరణలను ప్రేరేపించడానికి ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాస్తవ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ప్రయోగాత్మక అభ్యాసాల ప్రత్యేకతతో ఈ కార్యశాల యువ సాంకేతిక నిపుణులలో వ్యవస్థాపక ఆకాంక్షలకు వేదిక కానుందన్నారు. కెఎల్ టిఫ్ సిఇఒ బాబు హరి కృష్ణ లంక, తన వ్యవస్థాపక ప్రయాణాన్ని పంచుకున్నారు. కెఎల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇన్నోవేషన్ ఒక ఎంపిక కాదు, ఇది ఒక అవసరమన్నారు. ఇది దేశాల భవిష్యత్తును రక్షిస్తుందన్నారు. వ్యవస్థాపక ఆలోచనతో నడిచే ఐదు ప్రభావవంతమైన ప్రాజెక్ట్ లను ప్రదర్శించి అంకుర సంస్థల ఏర్పాటు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ పి రోడాక్స్ సీఏ ఓ మాదాల భరత్ కుమార్ అంకుర సంస్థల ఏర్పాటు పైన విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్ధి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ ఎస్.ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఎసిఐసి కెఎల్ స్టార్టప్స్ ఫౌండేషన్ సిఇఒ రామణ్ కాంత్ వల్లభనేని, కెఎల్ టిఫ్ సిఇఒ బాబు హరి కృష్ణ లంక, ప్రముఖ వ్యవస్థాపకుడు లక్ష్మీపతిరాజు దంతులూరి, ఎన్ పి రోడాక్స్ సీఏ ఓ మాదాల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూజెండ్లలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం




**నూజెండ్ల మేజర్ న్యూస్:–**

స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మొదటగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చడం జరిగింది.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, ఈఓపిఆర్డి షేక్ రబ్బాని, ఏపీఓ ఆంజ నేయ రాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డి నేటర్ కంచర్ల సుబ్బరా మయ్య, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు




సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో గురువారం ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందినపుడే దేశం సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆగమనం తో పల్లెల స్వరూపం మారిపోయిందని వెల్లడించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లో రాష్ట్రం లో పంచాయతీ లు అభివృద్ధి బాటలో పయనిస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ ఎంపిడిఓ ఏ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 29 అంశాల పై పంచాయతీలకు అధికారాలు ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో కనీస అవసరాలు తీర్చడం లో పంచాయతీ రాజ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ ఏఈ రామ్ మోహన్ సింగ్ మాట్లాడుతూ జాతి పిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటే పంచాయతీ రాజ్ వ్యవస్థ ముఖ్య పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆర్ డబ్లూ ఎస్ ఏఈ భావన మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ లో పంచాయతీ రాజ్ వ్యవస్థ ముందు ఉంటుందని వెల్లడించారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆవిర్భావ తీరు తెన్నులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన పల్లె బాలికలు


మల్లాది అమూల్య


మోహన నాగ త్రిపుర


పోలిశెట్టి.ఓం లక్ష్మీప్రియ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామం లోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకులం విద్యార్థినులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తమ సత్తాను చాటుకొని, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని చెప్ప డానికి ఎటువంటి సందేహం లేదు. గుర జాల మండలం, మాడుగుల గ్రామానికి చెందిన మల్లాది అమూల్యకు పదవ తరగతిలో 587/600 సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందింది. తండ్రి వెంకటనారాయణ మరణించిన తర్వాత, తల్లి పుష్పలత కూలి పనులు చేసుకుంటూ కుమార్తెను చదివించింది. తన విజయానికి వెనుక తల్లి ప్రోత్సాహం ఎంతో ఉందని అమూల్య పేర్కొంది. కాగా రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన చింతా. మోహన నాగత్రిపుర పదిలో 556/600 మార్కులు సాధించింది. తల్లిదండ్రులు కోటేశ్వరరావు వాణీలు వ్యవసాయ కూలీలు కాగా కుమార్తెను చదువులో రాణించే విధంగా కృషి చేశారని చెప్పవచ్చు. ఇదే గ్రామానికి చెందిన పోలిశెట్టి. ఓం లక్ష్మీప్రియ 581/600 మార్కులు సాధించింది. తండ్రి నాగరాజు గ్రామంలో ఆర్ఎంపీ గా పని చేస్తూ బాలిక చదువు కోసం విశేషమైన కృషిని సలిపారని పేర్కొన్నారు. తల్లి అరుణ ప్రోత్సాహం కూడా తనకు తోడు కావడంతో ఈ విజయాన్ని సాధించానని బాలిక పేర్కొంది. వివిధ రకాల వృత్తి కోర్సులు పూర్తిచేసి సమాజ సేవ చేయాలనే ఆశతో ఉన్నామని బాలికలు పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ తోటి సిబ్బంది బాలికలను ప్రత్యేకంగా అభినందించారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా జనసేన శాంతియుత నిరసన



**తెనాలి, మేజర్ న్యూస్**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ గురువారం శాంతియుత నిరసన చేపట్టారు. జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు తెనాలి జనసేన పార్టీ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా నిరసన దీక్ష



**వినుకొండ మేజర్ న్యూస్:**జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం నందు పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేసి టూరిస్టులను కాల్చివేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కూటమిలో భాగమైన వినుకొండ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో శివయ్య స్తూపం సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మరియు కూటమి న్యాయవాద సభ్యులు..

## దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకే పహెల్గాం ఉగ్రదాడి : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు పహల్గాంలో రక్తపాతం సృష్టించాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడిని అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్న ఆయన ఈ దాడి ఆ ప్రాంతంపైనే కాక, మానవత్వంపై, శాంతిపై జరిగిన దుశ్చర్య అన్నారు. పాకిస్థాన్, అక్కడి ఉగ్రవాద ముఠాల ఇటువంటి చర్యలేవీ ఎన్నటికీ భారతదేశ సంకల్పాన్ని బలహీనపరచలేవన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రదాడిలో నెల్లూరు, విశాఖకు చెందిన



ఇద్దరు తెలుగువారు మృతిచెందడం ఎంతో కలచి వేసిందన్నారు. విశాఖ వాసి చంద్రమౌళి, నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూధనరావు ఉగ్రదాడిలో మృతిచెదారని, మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని విధాలా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ తరపున కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి సంఘీభావం తెలిపారన్నారు. ఉగ్రవాదం భారతదేశానికే కాక ప్రపంచం మొత్తానికి పెనుసమస్యగా మారిందని, ఆ శక్తులను కూకటివేళ్లతో పెకళించే దిశగా కేంద్రం తప్పక చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి మతం, సంస్కృతి, జాతీయత ఉండదని... అది కేవలం హింస, భయం, విధ్వంసం సృష్టించడానికే పనిచేస్తుంది. అందుకే, దీన్ని మనం అంతా కలిసి అంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా నిలబడాలని, ఉగ్రవాద శక్తులకు తగిన గుణపాఠం తప్పక నేర్పే సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రం, భద్రతా బలగాలు ఈ దాడి వెనక కుట్రను బయటపెట్టి, దోషులను కఠినంగా శిక్షిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇస్తాం

### - కమిషనర్ ఆనందకుమార్ వెల్లడి

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పురపాలక సంస్థ పరిధిలో ఉన్న పొడి చెత్తను సేకరించే, అసంఘటిత కార్మికులు, వ్యక్తిగత వివరాలు, వారి సామర్థ్యాలు అంచనా కోసం, సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎం ఆనంద్ కుమార్ అన్నారు. నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకం అనేది పొడి వ్యర్థాలను ఏరుకునేవారు, పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, నైపుణ్యం మెరుగుదలకు తగిన శిక్షణ అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం కింద ప్రతి పట్టణంలో పొడి చెత్త ఏరుకునే అసంఘటిత కార్మికులను, నమస్తే పథకం పేరిట ఎన్యుమరేషన్ నిర్వహించేందుకు ఒక యాప్ ను కూడా రూపొందించామన్నారు. ఈ పథకంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో-ఆర్డినేటర్ పల్నాడు జిల్లా ఇన్చార్జి మల్లెల చిన్నప్ప 8 జిల్లాలో ఎన్యూమరేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వేస్ట్ స్పీకర్స్ గా ఉన్నటువంటి వారి జీవనోపాదులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తున్నట్టు, నమస్తే ప్రోగ్రాం అమలు కోసం నోడల్ ఆఫీసర్ విజయ సారధి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, సత్తెనపల్లి పట్టణంలో చెత్తను సేకరించే మున్సిపాలిటీలో ఈఎస్ఐ, పిఎఫ్ లేనటువంటి వారు మున్సిపాలిటీలో పనిచేస్తున్న వారు కూడా ఈ సర్వేలో అర్హులన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఎన్ ఆనంద్ కుమార్ ని కలిసి మల్లెల చిన్నప్ప ఒక లేఖను అందించారు.

## 'సాయి ఆదిత్య స్కూల్' లో అసాధారణ ఫలితాలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** నిన్న విడుదల అయిన పదవ తరగతి ఫలితాలలో అతిసాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన 'సాయి ఆదిత్య' విద్యార్థులు షజ్జున 583/600, లోకేంద్రసాయి 583/600, ప్రవల్లిక రేణు శ్రీ 582/600, సాహిల్ షరీఫ్ 581/600 అలాగే 550 మార్కులు పైగా 52 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తీర్ణత శాతం 99.5 శాతం విద్యార్థులకు స్కూల్ డైరెక్టర్స్ మోదేపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సీతామాహాలక్ష్మీ, ఎ.ఓ. కృష్ణారావు, సుబ్బారాయుడు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం : కన్నా





సత్తెనపల్లి మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. గురువారం ఆయన సత్తెనపల్లి మండలం, భీమవరం, గుండ్లూరు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఐదేళ్లపాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయని, గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఒక నిర్మాణం జరగలేదని ఆయన అన్నారు. భీమవరం గ్రామంలో పల్లె పండుగలో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను, ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైన్స్, ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్వర్టును కన్నా లక్ష్మి నారాయణ ప్రారంభించారు. అనంతరం గండ్లూరు గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో 240 మందికి అన్నప్రసాద వితరణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో 39 వ సారి ఇద్దరు దాతల సహకారంతో 240 మందికి ఉచితంగా భోజనం అందించటం జరిగింది. మొదటి దాత 3,300 రూపాయలు అందించారు. పెద్దలు రాజ్ కిరణ్ భాస్కర్ ధర్మపత్ని క్రిష్ణవేణి 25 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా (సిల్వర్ జూబ్లీ వెడ్డింగ్ యానివర్సరీ) 120 మందికి ఉచితంగా భోజనం అందించారు. మరో దాత యొక్క 3,600 రూ ఆర్థిక సహాయంతో నిరుపేద రోగులకు, వారి సహాయకులు 120 మందికి, సత్తెనపల్లి పట్టణానికి చెందిన కీర్తిశేషులు కొప్పురావూరి అప్పారావు జ్ఞాపకార్థం ధర్మపత్ని వెంకటలక్ష్మీ కుసుమకుమారి వీరి పెద్ద కుమార్తు కిషోర్ బాబు ధర్మపత్ని ఉమా రాజ్యలక్ష్మీ, చిన్న కుమారుడు జర్నలిస్టు ప్రసాద్ ఆదిత్య ధర్మపత్ని భువన సత్య ఏకాంబరీశ్వరీ ఆర్థిక సహాయంతో మొత్తం 240 మందికి ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి రామమోహనరావు, పోతుగంటి నరసింహారావు, కట్టమూరి అప్పారావు, గుజ్జర్లపూడి సురేష్, దివ్వెల శ్రీనివాసరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

## భారతీయులపై ఉగ్రవాదుల ఉన్మాదానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**మంగళగిరి,మేజర్ న్యూస్:**



కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్దగల మసీదు నుండి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, మైనార్టీ ల ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల మసీదు నుండి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రదాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇది అత్యంత హృదయ విదారక సంఘటనని వారు అన్నారు. 28 మంది భారతీయులను ఎక్కడికక్కడ పేర్లు అడిగిమరీ ఉగ్రవాదులు పాశవికంగా చంపటం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. దేశ చరిత్రలోనే ఇది ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు వివి జవహర్లాల్ , జెవి రాఘవులు, పి బాలకృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు కే రామారావు, పి తిమోతి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పిఎఫ్ సొమ్ముకు భద్రత కల్పించాలి

### మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.సి ఐ టి యు




**నరసరావుపేట మేజర్ న్యూస్:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు గురువారం పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరారావు సాల్మన్ మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల స్థానంలో పని చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఆప్కాస్ లో చేర్చి కనీస వేతనాలు అమలు చేయాల న్నారు. డ్రైవర్లు లైసెన్స్ ఉండి రికార్డులు పేరు నమోదైన డ్రైవర్లు మాత్రమే బండి నడపాలని కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇప్పించి ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వారంలో ఒక్కరోజు కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు.ఏ డివిజన్ డ్రైవర్లను ఆ డివిజన్ పంపించాలని, పుష్ కార్ట్ అన్ని వార్డులకు సరిపడా ఏర్పాటు చేయాలన్నారు. గత ఏడాది 16 రోజుల పాటు చేపట్టిన సమ్మె కాలానికి సంబంధించి రూ 3200, ఫిబ్రవరికి సంబంధించి రూ 6 వేలు హెల్త్ అలవెన్స్ లు ఇవ్వాలన్నారు. కార్మికులకు రావలసిన ఓటిపి నెంబరు కొంతమంది తెలియని కార్మికులవి కంప్యూటర్ ఆపరేటర్ కు వచ్చేలా చేసి తద్వారా కార్మికుల పిఎఫ్ సొమ్ము కాజేయాలని చూస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలు ప్రతి కార్మికునికి ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మందపాటి వీరకుమార్, జీవరత్నం, నరసింహారావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ నందు జరిగిన ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**నకరికల్లు మేజర్ న్యూస్**



ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కదంతొక్కిన గ్రామ ప్రజలు.

మండల కేంద్రమైన నకరికల్లులో గురువారం సాయంత్రం జమ్మూకశ్మీర్ లోని పెహల్గామ్ నందు జరిగిన ఉగ్రదాడికి నిరసనగా జవ్వాజి వెంకట సుబ్బయ్య మరియు నాగూర్ ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగినది.ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఉగ్రవాదాన్ని సమర్థించే ఏ దేశమైనా కాలగర్భంలో కలసిపోవాల్సిందేనని అన్నారు.సర్వసమ్మేళనంగా ఉన్న భారత దేశంలో చిచ్చు పెట్టాలని చూసే ఏ దేశమైనా భారతీయుల ఐక్యతకు మోకరిల్లాసిందేనని వారు హిత భోద చేసారు.ఉగ్రవాదం వలన సాధించేది ఏమీ ఉండదని మా భారత వీరుల చేతిలో కుక్క చావు చావటమేనని అన్నారు.ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ అతి త్వరలోనే ప్రపంచ పటంలో లేకుండా పోతుందని వారన్నారు. మొదట ర్యాలీగా బయలుదేరి చౌత్రా సెంటర్ వద్దకు చేరిన తరువాత మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేసారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కుల, మతాలకు మరియు రాజకీయాలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తే చిరకాల స్వప్నం: చీఫ్ విప్ జీవీ

### కుటుంబసమేతంగా తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**



పోలవరం-బనకచర్ల లింక్ ద్వారా నదుల అనుసంధానాన్ని కళ్లారా చూడాలన్నదే చిరకాల స్వప్నంగా పేర్కొన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆ దిశగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తిరుమల వేంకటేశ్వరస్వామి అన్ని శక్తిసామర్థ్యాలు, అవకాశాలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం ఈ మేరకు కుటుంబసమేతంగా తిరుమల శ్రీనివారిని దర్శించుకున్నారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. వీఐపీ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర శ్రేయస్సు కోసం శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన రాజధాని అమరావతి , జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి కావాలని, తద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధానం సాకారమవ్వాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అది జరిగితే పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం మొత్తం కరవుకోరల నుంచి విముక్తి కావాలని తన చిరకాల వాంఛ నెరవేర్చాలని తిరుమల శ్రీవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. ఆ కలియుగవైకుంఠనాథుదిని ఎప్పుడు దర్శించుకున్నా ఆధ్యాత్మిక శాంతి, ఉత్సాహం లభిస్తుందన్నారు. కుటుంబం అందరితో కలిసి కలిసి ఆ దర్శనభాగ్యం లభించడం అత్యంత ఆనందంగా అనిపించిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అందిస్తున్న సేవలు ఎంతోమెరుగైన విషయాన్ని దగ్గరగా చూసినందుకు ఇంకాస్త సంతోషంగా అనిపించదన్నారు. శ్రీవారి ఆశీస్సుల తో ప్రజల సంక్షేమం, వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకృషి కొనసాగుతుందని తెలిపారు. జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ దంపతులు, తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

### నరసరావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉగ్ర దాడిలో

# చనిపోయిన మృతులకు సంతాపం

**నరసరావుపేట మేజర్ న్యూస్:**



జమ్మూ కాశ్మీర్‌లో పహల్గం ప్రాంతంలో పర్యాట కుల పై అమానవీయంగా , విచక్షణా రహితంగా ఉగ్రవాదులు కాల్పులు జరపటం వల్ల అమాయ కులైన సామాన్య పౌరులు మృతి చెందారు,చాలా మంది క్షతగాత్రులయ్యారు ఈ హేయమైన అమానుష ఘటనను సగటు భారతీయులుగా జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం మృతుల కు సంతాపం తెలుపుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఒక 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించటం జరిగింది ఈ కార్యాచరణలో భాగం గా సంతాప సూచకంగా జనసేన పార్టీ ఫ్లాగ్ డౌన్ చేయటం గురువారం క్యాండిల్స్ తో శాంతి ప్రదర్శన రేపు మానవహారం చేపట్టటం జరుగుతుంది ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ముఖ్యంగా మృతి చెందిన వారికి సంతాపం వారి కుటుంబాలకు దేశం అండగా ఉందనే మనోధైర్యం ఇవ్వటం.ఐతే ఇటువంటి అమానుష, పిరికిపంద ఉగ్రవాద దాడులను భారత దేశం ఐక్యంగా ధీటుగా , ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటుందని దేశ సమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసే దుష్ట శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని కార్యక్రమాల సందేశం ముఖ్యంగా గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి హెూమ్ మంత్రి అమిత్షా కి మీడియా ముఖంగా విన్నపం సామాన్య ప్రజల ప్రాణాలను అత్యంత పాశవికం గా బలి తీసుకున్న ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపి నామరూపాలు లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటు న్నాము. ఇప్పటికే మోడీ కేంద్ర ప్రభుత్వం దీనిపై కఠినమైన, గంభీరమైన నిర్ణయాలు తీసుకోవటం హర్షణీయం ఈ అవసర సమయం లో దేశ ప్రజలు వారికి అండగా ఉంటారని తెలియజేస్తూ ఈ దారుణ మారణ కాండకు పాల్పడిన వారికి తగిన రీతిలో శిక్షించి చనిపోయిన వారి ఆత్మకి శాంతిని వారి కుటుంబాలకు స్వాంతన కలిగించాలని కోరుకుంటూ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి. అద్దేపల్లి ఆనంద్ బాబు, ఆర్యవైశ్య నాయకులు బత్తుల మురళి, మండల అధ్యక్షులు. కృష్ణం శెట్టి గోవింద్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మిర్యాల వెంకటసుబ్బమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి. గుప్తశ్రీకాంత్, కృష్ణం శెట్టి సిద్ధయ్య, ప్రవీణ్. విశ్వేశ్వరరావు, రామాంజనేయులు, శ్రీని వాసరావు. మధు, రామస్వామి. నాగరాజు, శ్రీను, యనమల కొండ, హేమలయ్య, వీర మహిళలు, నిర్మల, శ్రావణి, మాధవి, ఆదిలక్ష్మి, సుధా. కరిష్మా. ఏ లక్ష్మి. కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలి



**గుంటూరు మేజర్ న్యూస్:**

భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్(డీసీఎల్)కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించకపోవడం వల్ల మరణించిన, ప్రమాదాలు జరిగిన వారినీ ఆదుకునే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ని పునరుద్ధరిస్తామని, టిడిపి యువగలం పేరుతో నిర్వహించిన యాత్రలో లోకేష్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఇప్పుడు ఒక్క హామీ కూడా అమలు పరచకపోవడం టిడిపి కూటమి ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల ఎంత శ్రద్ధ ఉన్నదొ అర్థమవుతుందని అన్నారు. తక్షణమే 1214 మెమోను రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండానే భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ఉన్న 4298 కోట్ల రూపాయల సంక్షేమ నిధి నుంచే సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని సూచించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న 6000 పెండింగ్ క్లైమేలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవన నిర్మాణ కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాబురావు, కోటేశ్వరరావు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ అభివృద్ధితోనే ఉగ్రవాదులకు సమాధానం

**- ఉగ్రవాదం ప్రపంచం మనుగడకు ప్రమాదం- ఉగ్రవాదం నిర్ములనపై శాంతికాముకులు ఏకం కావాలి - డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

నిన్న కాశ్మీర్లో అమాయక ప్రజల పైన జరిగినటువంటి అమానుషమైన దాడికి నిరసనగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శ్రీరామ ఉత్సవ సమితి గుంటూరు వారి ఆధ్వర్యంలో కాశ్మీర్లో హిందువులపై జరిగిన ప్రేరేపిత ఇస్లామిక్ ఉగ్రదాడులను ఖండిస్తూ బిజెపి తూర్పు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిరసన ర్యాలీ నిర్వహించారు. లాలాపేటలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి హిందూ కాలేజ్ జంక్షన్ వరకు కొవ్వొత్తులను వెలిగించి శాంతి ర్యాలీ జరిగింది. డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ జరిగిన ఘటన చూసి హృదయం కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆ గాయాల బారిన పడ్డ ఆ వీడియో చూస్తుంటే మనసు కలచివేసిందన్నారు. ఈఘటనలో వివిధ రాష్ట్రాల వారే కాకుండా మన రాష్ట్రానికి చెందిన వైజాగ్ వాసులు కూడా వున్నారని ఏది ఏమైనా ఇలా జరగటం చాలా భాదాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదం అణిచివేతకు ప్రపంచ దేశాలు ఏకం కావాలని, ఉగ్రవాద నిర్మూలనకు ఉమ్మడి పోరు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సంఘటన భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలిచిందన్నారు. సరిహద్దు ప్రాయోజిత ఉగ్రవాదులు పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిపిన క్రూరమైన, పిరికితనంతో కూడిన దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ సురేష్ జైన్ రామ ఉత్సవ సమితి కమ్యూనిటీ సభ్యులు హిందువులు పాల్గొన్నారు.

## 591వ ర్యాంక్ సాధించిన యామిని లక్ష్మీదేవిని అభినందించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణానికి చెందిన అంబటి యామిని లక్ష్మీదేవి సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ లో 591 వ ర్యాంక్ సాధించటం చాలా గర్వకారణంగా ఉంది. ముఖ్యంగా నరసరావుపేట ప్రాంత ప్రజలకు నరసరావుపేటకు ఒక గర్వకారణంగా ఉందని భావిస్తున్నాం. ఎందుకంటే ఒక చిన్న కుటుంబంలో జన్మించి, తండ్రి చనిపోయిన తర్వాత తల్లి మరియు తన అమ్మమ్మ కష్టపడి చదివేస్తే, తను బాగా చదువుకొని ,చాలా చిన్న కుటుంబం నుంచి వచ్చి ఐ ర్ స్ కొట్టటం అనేది చాలా గొప్ప విషయం. ఈరోజు ఎంతోమందికి స్ఫూర్తి పొందే విధంగా ఈ అమ్మాయి యొక్క ప్రయాణం, ఈ యొక్క విజయాన్ని అందరి విజయం లాగా భావించాలని, చాలామంది ఇప్పటిదాకా తమ పిల్లల్ని డాక్టర్లు ,ఇంజనీర్లు చదివిం చడం వరకే తల్లిదండ్రులు 90% పరిమితం అయ్యారు. ఈరోజు ఈ అమ్మాయి విజయాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన కోర్సులని అంటే ఐఏఎస్, ఐ పి స్, ఐ ర్ స్ ఇలాంటి కోర్సులును కూడా మనం సాధించుకోవచ్చు అనే ఒక నమ్మకాన్ని ఈరోజు అందరికీ కూడా కలగజేసింది. కాబట్టి తల్లి దండ్రులకు కూడా ఈ సందర్భంగా ఒకే సూచన చేస్తున్నాము. మీ పిల్లల యొక్క ఇష్టాన్ని గమనించి వాళ్ళు ఏమి కోర్సులు చదవాలో ,ఆ విధంగా వాళ్ళ మనసులో ఉన్నది తెలుసుకొని వాళ్ళని చదివించాలని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కచ్చితంగా యామిని భవిష్యత్తులో ఐఏఎస్ కొట్టాలి అనీ, కచ్చితంగా ఈ అమ్మాయి సివిల్ సర్వీస్ సాధిస్తుంది అని నమ్మకం ఉంది. ఆ అమ్మాయి కష్టాన్ని ఆ అమ్మాయి తెలివితేటలు కచ్చితంగా భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ సాధిస్తుంది అనే భావిస్తునాన్నని, ఆల్ ది బెస్ట్ ఫర్ ఫ్యూచర్ , మీ యొక్క జీవిత కార్యాచరణానికి అందరం కూడా సహకరించి ఆల్ ద బెస్ట్ తెలియజేసి ఆ అమ్మాయికి దేవుని ఆశీస్సులు ఉండాలని ఆ దేవుని ప్రార్థించి తెలియజేశారు.

## అక్రమ సంబంధం నేపథ్యంలో జరిమాన

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

నిందితునికి జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని అభినందిం చిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సత్ఫలితాలి స్తున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు చిలకలూరిపేట రూరల్ పీస్ సి ర్.నెం.1 04/2019 యు/స్ ఇ సి 302 ఐపీసీ స్ సి.నెం : 236/2021లి (మురికిపూడి గ్రామం). ఫిర్యాదుదారు షేక్. షాహినా భర్త ఖాదర్ వలీ బాబా ఏ బాబు, 22 సం, కులం:ముస్లిం, పోటురు గ్రామం, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లా.

ముద్దాయి : వడితే.నాగేశ్వర నాయక్ తండ్రి పిచ్చా నాయక్,37సం,సి/సుగాలి, వేమవరం గ్రామం, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా. మృతుడు షేక్ ఖాదర్ వలీ బాబా ఏ బాబు తండ్రి దరియా హుస్సేన్, 32సం,

కులం:ముస్లిం, పోటురు గ్రామం, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లా శిక్ష: యావజ్జీవ కారాగార శిక్ష మరియు 10,000/- జరిమాన. సదరు కేసుకు సంబందించి అప్పటి చిలకలూరి పేట ఎస్సై 1094 జి.అనీల్ కుమార్ కేసు నమోదు చెయ్యగా, చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ 9515 ఎం. సుబ్బారావు విచారణ పూర్తి చేసి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది.

సదరు కేసుపై పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాలమేరకు ట్రైల్ మానిటరింగ్ ద్వారా నరసరావు పేట డి స్ పి కె.నాగేశ్వర రావు పర్యవేక్షణలో చిలకలూరి పేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సుబ్బనాయుడు మరియు చిలకలూరిపేట రూరల్ స్ ఐ జి.అనీల్ కుమార్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట రూరల్ పోలీసులు సరైన సాక్షాదారుల తో నిరూపించగా, సదరు కేసుకు సంబందించి 13th ఏ డీ జే(అడిషనల్ జడ్జి) కోర్టు, నరసరావు పేట జడ్జి న్. సత్యశ్రీ ముద్దాయి కు యావజ్జీవ కారాగార శిక్ష మరియు 10,000/- జరిమాన విదిస్తూ ఉత్తరులు జారీచేశారు ప్రాస్యూషన్ అడిషనల్ పి పి దేశి రెడ్డి.మల్లారెడ్డి వాదించారు.

## జల్ జీవన్ మిషన్ పథకానికి భూమి పరిశీలన



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ పథకం కోసం ప్రభుత్వ భూమిని గురజాల ఆర్డీవో, మాచర్ల ఎమ్మార్వో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాటాడుతూ జల్ జీవన్ పథకం ద్వారామాచర్ల మండలం లోని వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా చేయుట కొరకు విజయపురి సౌత్ లోని కొన్ని ఎకరాల భూమిని పరిసిశీ లించాము అని అన్నారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వినుకొండ లో వైఎస్ఆర్సిపి కొవ్వొత్తుల ర్యాలీ



వినుకొండ మేటర్ న్యూస్ : ఉగ్రదాడికి వ్యతిరేఖంగా వినుకొండ పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వినుకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు, వినుకొండ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాశ్మీర్ లోని అందాల ప్రదేశాలను చూడడానికి వచ్చిన అమాయక ప్రజల పై ఉగ్రవాదులు దాడి చేయడం చాలా దారుణం అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ దాడి చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ఈ దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని అన్నారు..

# ఉగ్రవాద చర్యలను కఠినంగా శిక్షించాలి

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

బరంపేట 34 వార్డ్‌లో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ దేవి కాలిక శాంతిని స్వాతి అంకమ్మ వెంకటేశ్వర్లు వెంకా యమ్మ రాజి నాగ బాజీ మహాలక్ష్మి కాకుమాను జ్యోతి తులసి చాందిని




ఆధ్వర్యంలో క్యాంటీన్లతో నిరసన కార్యక్రమం చేశారు ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరింత నిఘాపించి ఉగ్ర వాద చర్యలను పూర్తిస్థాయిలో అలసివే యాలని కఠినంగా శిక్షించాలని చనిపో యినటు వంటి వారికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్రేషియో అందించాలని అన్నారుజమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల గాడిలో మరణించిన పర్యాటకులకు సంతాపం తెలుపుతూ . తీవ్రవాదులను అరెస్టు చేయాలి డిమాండ్ చేశారు ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యం వాదులందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని వారన్నారు.

# విదేశీ కొనుగోలుదార్లలో నమ్మకం పెంపొందేలా వ్యవహరించాలి

## ● ఏపీ ఎంఎస్ ఎంఈ డిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్





**గుంటూరు, మేజర్ న్యూస్**

రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించి, అమ్మకం దార్లను, కొను గోలు దార్లను ఒకే తాటి పైకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీ ఎం ఎస్ ఎం ఈ డి సి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. విజయవాడలోని నోవాటెల్ హొటల్ నందు ప్రపంచ బ్యాంకు సహకారంతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ ఐ ఈ డి), ఎంఎస్ఎంఈ, ర్యాంప్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటరనేషనల్ బయ్యర్స్ సెల్లర్స్ మీట్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివ శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎపి ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో మానవ, సహజ వనరులకు కొదవే లేదన్నారు. ఈ క్రమంలో ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయిలో విక్రయించుకునేందుకు ఇలాంటి మీట్స్ ఎంతగానో దోహద పడతాయన్నారు. విదేశీ కొనుగోలుదార్లలో విశ్వాసం పెంపొందెలా అమ్మకందార్లు నాణ్యమైన ఉత్పత్తులు ఉత్పత్తి చేసి సకాలంలో డెలివరీ చేసేలా చూడాలన్నారు. దీంతో ఇరువురి మధ్య పరస్పరం నమ్మకం ఏర్పడి వ్యాపార బంధం ధ్రుడ మౌతుందని స్పష్టం చేసారు. ఎగుమతులను ప్రోత్సహించేలా సీయం నారా చంద్రబాబు నాయుడు పాలనా నుభవం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. MSME లకు పలు రాయితీలిస్తూ ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్ సౌత్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ కే. ఉన్ని కృష్ణన్, ఎఫ్ఐఈడి అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాద్ బాబు, ఎంఎస్ఎంఈ డీసి ఎడి శ్రీనివాసులురెడ్డి, అమ్మకందార్లు, వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ కొనుగోలుదార్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంజుమన్ ఏ ఇస్లామియా విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు



**గుంటూరు, మేజర్ న్యూస్**

గురువుల అంకితభావం, విద్యార్థుల పట్టుదల కలగలిస్తే ఫలితాలు ఉత్తమంగా ఉంటాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.. పది పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే నసీర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో 64 మందికి లగాను 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం మంచి పరిణామమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కలల పాఠశాలల పటిష్టతకు బాటలు వేశారని చెప్పారు. ఇప్పటినుంచే విద్యార్థులు ఒక లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలని సూచించారు. పక్కా ప్రణాళిక, సమయపాలన ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నతంగా రాణించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాహినా బేగం, సైదా, జహిద్, డాక్టర్ అన్వర్ హుస్సేన్, Ex.కార్పొరేటర్ భాషి, షౌఖత్, మౌలానా రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**వినుకొండ మేజర్ న్యూస్:-**



వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని నరగాయపాలెం సెక్టర్ మరియు నాగిరెడ్డి పల్లె-1 కేంద్రం నందు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ కె.మొహందస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజకుమారి, AWW ఎం.కోమలి దేవి, కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తెళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.